# బి.ఎస్.ఎన్.ఎల్. వర్కర్స్ అలయన్స్ పిలుపు

**(NFTE - WRU - ATM - AIBCTES - BSNLES - BSNLEC)**

**డిశంబరు 15 – ఒకరోజు సమ్మె – జయప్రదం చేయండి**

ప్రియమైన కామ్రేడ్స్,

B.S.N.L. సంస్థలో నిబంధనలకు విరుద్ధంగా, V.R.S. ప్రవేశపెట్టే యాజమాన్య ప్రతిపాదనలను నిరసిస్తూ మరియు సంస్థ ఆర్థిక పరిస్థితిని పరిరక్షించాలనే ముఖ్య డిమాండ్లతో పాటుగా ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ, BSNL వర్కర్స్ అలయన్స్, NFTE దేశవ్యాంప్తంగా **డిశంబరు 15వ తేదీన** ఒక్కరోజు సమ్మెకు పిలుపునిచ్చింది. ఇది ప్రభుత్వానికి మరియు యాజమాన్యానికి తొలి హెచ్చరిగా పరిగణించాలి. డిమాండ్ల పూర్వపరాలు ఈ క్రింద తెలియచేయటమైనది. కావున ప్రతి జిల్లా కార్యదర్శి మరియు మరియు సర్కిల్ కార్యవర్గ సభ్యులు, విస్తృత ప్రచారం చేయటం ద్వారా సమ్మెను విజయవంతం చేయాల్సిందిగా సర్కిల్ యూనియన్ కోరుతున్నది.

**1. <u>V.R.S. ప్రతిపాదనలను విరమించాలి:</u>**

BSNL నందు విలీనం అయిన ఉద్యోగులు పెన్షన్ రూలు **37**–A ప్రకారంగా, ప్రభుత్వ పెన్షన్‌ను పొందుతారు. ప్రభుత్వ పెన్షన్ పొందే ఉద్యోగులుకు VRS స్కీము వర్తించదు. అంతేకాకుండా DPE గైడ్‌లైన్స్ ప్రకారం వరుసగా మూడు సంవత్సరాలు, నష్టాలు వచ్చిన ప్రభుత్వరంగ సంస్థలలో మాత్రమే V.R.S. ప్రతిపాదనలు ప్రవేశపెట్టాలి. కాని BSNL కు రెండు సంవత్సరాలు మాత్రమే నష్టాలు వచ్చాయి. కావున BSNL నందు V.R.S. ప్రతిపాదన చట్టవిరుద్ధం అవుతుంది. ఈ ప్రతిపాదనలను వెంటనే విరమించాలి.

NFTE గతంలో ప్రతిపాదించిన వాలంటరీ రీప్లేస్‌మెంటు స్కీమును, రైల్వే డిపార్టుమెంటులో అమలుపర్చుతున్నారు. ఈ స్కీము ద్వారా వయస్సు పైబడిన ఉద్యోగులు పదవీ విరమణ పొందితే, వారి కుటుంబ సభ్యులలో ఒకరికి అర్హతను బట్టి సంస్థలో ఉద్యోగం పొందుతారు. దానివల్ల వేతన భారం తగ్గటమే కాకుండా నైపుణ్యత కల్గిన ఉద్యోగులను సంస్థ పొందుతుంది. కావున ప్రస్తుత V.R.S. కు బదులుగా "వాలంటరీ రీప్లేస్‌మెంటు స్కీము" ను ప్రవేశపెట్టాలి.

**2. <u>BSNL ఆర్థిక పరిపుష్టిని పునరుద్ధరించాలి:</u>**

BSNL సంస్థను ఏర్పాటు చేసే సమయంలో కేంద్ర ప్రభుత్వం, తన మంత్రి వర్గం ద్వారా ఇచ్చిన హామీ మేరకు సంస్థ ఆర్థిక పరిపుష్టిని కాపాడాల్సి ఉంది. దానిని అమలుపర్చకుండా ADC చార్జీలు రద్దు చేయబడ్డాయి. ప్రభుత్వ సోషల్ ఆబ్లికేషన్‌ను నెరవేర్చటానికి ఆదాయము లేకుండా నడుపుతున్న సర్వీసుల నష్టాన్ని భర్తీచేయటానికి సంవత్సరానికి ఇవ్వవలసిన **2** వేల కోట్ల రూపాయలు నిలుపుదల చేయబడ్డాయి. ప్రభుత్వం చెల్లించాల్సిన పెన్షన్ భారాన్ని **40** శాతం BSNL పై మోపినందువలన, సంస్థపై అదనపు ఆర్థిక భారం పడింది. సంస్థ నుండి బలవంతంగా వసూలుచేసిన స్పెక్ట్రమ్ చార్జీలు **8300** కోట్లు, లైసెన్సు ఫీజులు మొదలగునవి తిరిగి చెల్లించాల్సి ఉండగా, ప్రభుత్వం నుండి స్పందనలేదు.

**3**–జి సర్వీసులను నడపటానికి BSNL సంస్థకు స్వేచ్ఛనివ్వాల్సి ఉంది. వినియోగించకుండా మిగిలిపోయిన స్పెక్ట్రమ్‌ను వాపసు చేసే అవకాశం కల్పించాలి. ప్రభుత్వం అవసరం లేకున్నా, నామినేట్ చేస్తున్న, టెలికాం అడ్వజరీ కమిటీ (TAC) సభ్యులకు BSNL పెట్టే ఖర్చులు రీ–ఇంబర్సుమెంటు చేయాల్సి ఉంది. పైన తెల్పిన చర్యలు అన్నీ సంస్థ ఆర్థికపరిపుష్టిని కాపాడటానికి ప్రభుత్వం తీసుకోవాలి.

3. **సంస్థ అభివృద్ధికి అవసరమైన పరికరాలను సమకూర్చాలి:**

సంస్థ అభివృద్ధికి సర్వీసుల విస్తరణ ఎంతైనా అవసరం ఉండగా, అందుకు అవసరమైన G.S.M. ఎక్విప్‌మెంట్, కేబుల్స్, డ్రాప్ వైరు, మోడమ్స్ మొదలగునవి సమకూర్చనందువలన అభివృద్ధి ఆగిపోయి, సంస్థ నష్టాలభారీన పడుతుంది. వెంటనే సత్వర చర్యలు తీసుకొని, పరికరాలను సమకూర్చాలి.

4. **78.2 శాతం IDA విలీనం:**

ఇది ఉద్యోగుల న్యాయమైన డిమాండు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో **78.2** శాతం IDA విలీనం చేసి పే ఫిక్షేషన్ జరగగా, BSNL లో మాత్రం పెండింగులో ఉంది. కావున వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలి. అరియర్స్‌ను సంస్థ ఆర్థికస్థితి బాగుపడిన తరువాత చెల్లించాలి.

5. ఏకపక్షంగా నిలుపదల చేసిన మెడికల్, LTC సౌకర్యాలను వెంటనే పునరుద్ధరించాలి.

6. ప్రస్తుతం నెలకొన్న సంగ్దిగ్ధ పరిస్థితిని తొలగించి, BSNL విలీనానికి ఆప్షన్ ఇవ్వని ITS అధికారులను వెంటనే DOT కి రిలీవ్ చెయ్యాలి.

7. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించిన విధంగానే, లాభాలతో నిమిత్తం లేకుండా, BSNL ఉద్యోగులకు బోనస్‌ను చెల్లించాలి. గత రెండు సంవత్సరాలుగా ఇది నిరాకరించబడుతుంది.

8. అన్ని రిజిష్టరు యూనియన్‌లకు, కనీస సౌకర్యాలు కల్పించాలి.

**50** శాతం పైగా ఉన్న ఉద్యోగుల సమస్యలను, చర్చించటానికి సరైన ఫ్లాట్‌ఫారం కల్పించనందువలన, వారి సమస్యలు పరిష్కరించబడుటలేదు. అందువలన మేనేజ్‌మెంటుకు ఉద్యోగులకు మధ్య అగాథం ఏర్పడి, అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. కావున వెంటనే అన్ని యూనియన్లకు సంప్రదింపుల యంత్రాంగంలో స్థానం కల్పించాలి.

కె. అంజయ్య
సర్కిల్ కార్యదర్శి NFTE